తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శుక్రవారం 19- 09 - 2025 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2




## మహాత్మాగాంధీ యూనివర్సిటీ

## తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ

# కాలేజీల యాజమాన్య నూతన కమిటీ

### అధ్యక్షునిగా తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రధానకార్యదర్శిగా చౌగోని సత్యంగౌడ్

ప్రజావారధి/మోత్కూరు

మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం నూతన కమిటీ (టీపీడీఎంఏ)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎంజీయూ టీపీడీఎంఏ అధ్యక్షునిగా తీకుళ్ల శ్రీనివాస్ రెడ్డి (స్పందన డిగ్రీ కళాశాల-సూర్యాపేట), ప్రధాన కార్యదర్శిగా చౌగోని సత్యంగౌడ్ (శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల-మోత్కూర్), కోశాధికారిగా సుదినమోని హనుమంతు యాదవ్ (భారతి డిగ్రీ కాలేజీ- మాల్),



శ్రీనివాస్ రెడ్డి



సత్యంగౌడ్

ఉపాధ్యక్షులుగా మెండు వెంకట్‌రెడ్డి, సుభాష్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా ఆంజనేయులు, ప్రవీణ్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.శంకర్, కమిటీ సభ్యులుగా నాగేందర్ రెడ్డి, సైదారావు, భాస్కరరావు, సుభాష్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఫీజు రీయంబర్స్ మెంట్ సకాలంలో అందకపోవటంతో విద్యార్థులతో పాటు యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో జరిపిన చర్చల్లో పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ కార్యదర్శి యాద రామకృష్ణ, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామారావు, స్టేట్ ఈసీ మెంబర్ నరేందర్ రెడ్డి తదితరులు సన్మానించి అభినందించారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
శుక్రవారం
జనరల్ న్యూస్
19 - 09 - 2025


# రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వచ్ఛ భారత్

## ఆలయ ఆవరణను శుభ్రం చేసిన బీజేపీ లీడర్లు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామ లింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం బీజేపీ మోత్కూరు మున్సిపల్‌శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. బీజేపీ సేవాపక్షం కార్యక్ర మాల్లో భాగంగా రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణ లో బీజేపీ నాయకులు ఆలయం చుట్టూ ఉన్న





చెత్తాచెదారం తొలగించారు. ఆలయ ఆవరణను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భం గా బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు చాడ మంజుల మాట్లాడు తూ ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ వరకు బీజేపీ ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యక్రమాలు నిర్వహించనున్నామని, అందులో భాగంగా రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో స్వచ్ఛ భారత్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పట్టణ కన్వీనర్ మరాటి విజయలక్ష్మీ, పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, అన్నపు సత్యనారాయణ, కార్యదర్శి తీగల శ్రీధర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.